మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 15 నవంబరు 2024 పేజీలు 8

# భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్**





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** నేటి పిల్లలను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని బాల సదనంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవితో కలిసి జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమని అన్నారు. అన్ని సామాజిక వర్గాల పిల్లలందరికీ సమాన విద్య అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు. పిల్లల అభ్యాసం, వారి సమగ్ర అభివృద్ధికి బాల సధాన్ మంచి గుణాత్మక విద్యతో పాటు, వివిధ కార్యక్రమాలు అందిస్తోందని తెలిపారు. పిల్లలకు పౌష్టికాహారం, వ్యక్తిగత శ్రద్ధ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచుతూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. “ఇవాళ్టి పిల్లలు రేపటి పౌరులు” అని పేర్కొంటూ, పిల్లలు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి మాట్లాడుతూ, పిల్లలు బాగా చదువుకొని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ చిల్డ్రన్స్ హోమ్ మీకు భద్రతగా, సురక్షితంగా ఉంటుందని అన్నారు. మీరు ఎప్పుడూ ధైర్యంగా ఉండాలి, మీ అభివృద్ధికి మేము ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని అన్నారు. పిల్లలు సంతోషంగా ఉండి, బాగా చదివి, జీవితంలో విజయవంతులు అవ్వాలని అన్నారు. బాల సదనాన్ని తరచుగా సందర్శిస్తూ ఉంటారని, ఇక్కడ పిల్లలందరికీ విద్యతో పాటు మంచి భోజనం పౌష్టిక ఆహారంతొ పాటు వ్యక్తిగత ప్రత్యేక శ్రద్ధలు అందించడం జరుగుతుందన్నారు. బాలసదనంలో ఉన్న పిల్లలందరూ అదృష్టవంతులని తెలిపారు. అనంతరం బాలల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా ఈనెల 8 నుండి 14 వ తేదీ వరకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు జిల్లా కలెక్టర్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మెమెంటోలు, స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. పిల్లలందరితో కలిసి కేక్ కట్ చేసి ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమలో శిశు సంక్షేమ శాఖ అదికారి సుధారాణి, సి. డబ్ల్యూ. సి. చైర్మన్ సహదేవులు, సభ్యురాలు శైలజ, కోఆర్డినేటర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక...



**కోస్గి మేజర్ న్యూస్:** రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు సర్జఖాన్ పేట జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి హరివర్ధన్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నరసింహులు తెలిపారు. ఈనెల 16,17,18 తేదీలలో మెదక్ జిల్లా చేగుంట లో జరిగే అంతర్ జిల్లా అండర్ వాలీబాల్ 14 సంవత్సరాల బాలుర విభాగంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు తరుపున ఆడనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ గౌడ్, ఉపాధ్యాయ బృందము కృష్ణమూర్తి,వినోద్,నవీన్ , ఆశప్ప ,ప్రభాకర్ మరియు గంగావతిలు అభినందించి జాతీయ స్థాయి పోటీలలో ఎంపికయ్యే విధంగా ప్రతిభ కనపరిచి వారి తల్లిదండ్రులకు, స్వగ్రామానికి, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అభినందించారు.

## 18న తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ చైర్మన్ పర్యటన

**- అబ్దుల్ ఖలీల్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి**

**నారాయణపేట మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా ఐడీఓసీలో ఈనెల 18 సోమవారం ఉదయం 10:30 నిమిషాలకు తెలంగాణ డెడికేటెడ్ బిసి కమిషన్ చైర్మన్ శ్రీ బి. వెంకటేశ్వరరావు ఐఏఎస్ (రిటైర్డ్) బృందం నేతృత్వంలో సమావేశం ఉంటుందని నారాయణపేట జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖలీల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ బృందం సభ్యులకు నమోదిత లేదా నమోదు కాని అసోసియేషన్ సంఘాల ప్రజాప్రతినిధులు వారికి అవసరమైన రిజర్వేషన్, దామాషాను, వాదనలను, ఆక్షేపణలు, సలహాలు, అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. బీసీలకు స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్లను, దామాషాను క్షేత్రస్థాయిలో స్వయంగా తెలుసుకునేందుకు తెలంగాణ డెడికేటెడ్ బిసి కమిషన్ బృందం పర్యటిస్తున్నట్లు ఆయన తెలిపారు నారాయణపేట జిల్లాలోని వివిధ సామాజిక వర్గాల వారు ఆసక్తి ఉన్నవారు తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా తెలంగాణ డెడికేటెడ్ బీసీ కమిషన్ బృందానికి తెలియజేయవచ్చునన్నారు.

## జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎన్నికైన బాలికలను ప్రశంసించిన కలెక్టర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎన్నికైన 8 మంది నారాయణపేట బాలికలకు జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్ చేతుల మీదుగా వారికీ అవసరమైనా స్పోర్ట్స్ డ్రెసస్ మరియు ట్రాక్ షూస్ ఇవ్వడం జరిగింది. క్రీడాకారులను ఉదేశించి జాతీయ స్థాయి లో రాణించి భారతదేశం తరుపున ఆడాలని తెలియజేశారు. ఈ క్రీడాకారులూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రము లోని గోరకపూర్ లో ఈ నెల నేటి నుండి ఈ నెల 21 వరకు కుస్తీ పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ మరియు స్పోర్ట్స్ అధికారి ఎస్ వెంకటేష్ డీఈవో అబ్దుల్ ఘనీ గారు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ నర్సింలు పీడీ సాయినాథ్ పీడీ రవి పీడీ రామకృష్ణ రెడ్డి కోచ్ శ్రీనివాస్ క్రీడాకారులూ పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ అందరి బాధ్యత

**- జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్**



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దేశం భవిష్యత్తు పిల్లలపై ఆధారపడి ఉందని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు.గురువారం బాలసదన్ లో సాక్షి దినపత్రిక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమని అన్నారు.బాలలు రేపటి భావి భారత పౌరులు గా ఉన్నత చదువులు చదువుకొని జీవితం లో వివిధ రంగాలలో స్థిర పడాలని అన్నారు. భాష.బాలల హక్కుల పట్ల అవగాహన ఉండాలని పిల్లల సంక్షేమం కు బాలల హక్కుల కమిషన్,జువైనల్ సంక్షేమ బోర్డు,మహిళా శిశు సంక్షేమ శాఖలు పని చేస్తున్నట్లు తెలిపారు . ఈనెల 8 నుండి 14 కోరుకో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన బాలలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లలకు పుస్తకాలు,పెన్నులు,కంపాక్స్ వస్తువులతో కూడిన కిట్ లను పిల్లలకు కలెక్టర్ ద్వారా అందచేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాంధే అనసూయ, మైనారిటీ అధికారి రషీద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు యాదయ్య, కమలమ్మ తిరుపత్తయ్య చిల్డ్రన్ హెూమ్ ఇంచార్జి నిహారిక, ఆనంద్,రాజేష్ పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- చదువుతో పాటు ఆరోగ్యం,లైఫ్ స్కిల్స్ పెంపొందించుకోవాలి:**

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**





**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** చదువు తో పాటు సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి అన్ని విషయాలపై విజ్ఞాన సముపార్జన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్దులు శాఖ అధ్వర్యంలో గురువారం జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత తొలి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమని అన్నారు. పిల్లలు పాఠశాలలో పాఠ్య పుస్తకాలతో పాటు మన చుట్టూ ప్రపంచంలో జరుగుతున్న శాస్త్ర, సాంకేతిక, సమకాలీన అంశాలపై విజ్ఞాన సముపార్జన కు ఇతర పుస్తకాలను కూడా చదవాలని సూచించారు.పిల్లలు చదువుతో శారీరక ఆరోగ్యం కలిగి ఉండాలంటే యోగా,క్రీడలలో పాల్గొనాలని అన్నారు.నేటి బాలలు రేపటి భావి భారత పౌరులు గా ఉన్నత చదువులు చదువుకొని జీవితం లో వివిధ రంగాలలో స్థిర పడాలని అన్నారు.ఇందుకు. క్రమశిక్షణ కలిగిన జీవన శైలి అలవర్చుకోవాలని, చదువు,ఆరోగ్యం కు ప్రాధాన్యత నిస్తూ తెలుగు భాషతో పాటు,ఆంగ్లం,హిందీ భాషలు నేర్చుకోవాలని, లైఫ్ స్కిల్స్, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని అన్నారు.బాలల హక్కుల పట్ల అవగాహన ఉండాలని పిల్లల సంక్షేమంకు బాలల హక్కుల కమిషన్,జువైనల్ సంక్షేమ బోర్డు,మహిళా శిశు సంక్షేమ శాఖలు పని చేస్తున్నట్లు తెలిపారు. బాలలు ఎటువంటి సమస్యలు ఎదురైనా చైల్డ్ లైన్ నంబర్ 1098 కు ఫోన్ చేస్తే సమస్య పరిష్కారం చేస్తారని అన్నారు. ఈనెల 8 నుండి 14 వ తేదీ వరకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్ లు అంద చేశారు. ఈ సందర్భంగా బాలలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ముఖ్యంగా రెడ్ క్రాస్ సొసైటీ అనాథ శరణాలయం సన్నిధి విద్యార్థినీ,విద్యార్థులు లయ బద్దంగా యోగా విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హరి ప్రసాద్ చేసిన మ్యాజిక్ షో,బొమ్మతో మాట్లాడించడం పిల్లలు కు వినోదం సంతోషం కలిగించాయి. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ద్వారా పిల్లలకు పుస్తకాలు,పెన్నులు,కంపాక్స్ బాక్స్ పది వస్తువులతో కూడిన 300 కిట్ లను పిల్లలకు కలెక్టర్ ద్వారా అందచేశారు. ఈ సమావేశం లో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ శ్రీ నయుముద్దీన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబెర్స్, జువెనైల్ వెల్ఫేర్ కమిటీ మెంబెర్ గ్రెస్సి ,రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్,సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు జగపతి రావు జిల్లా సంక్షేమ అధికారిణి జరీనా బేగం ,బి.సి.సంక్షేమ అధికారిణి ఇందిర,డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఇస్రా,సర్వ శిక్షణా అభియాన్ సి ఎం ఒ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాకొండ కే జీ బి వి జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవం వేడుకలు
## కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రాకొండ కే జీ బి వి,జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ పాల్గొని మాట్లడుతూ నవంబర్ 14 న ప్రతి సం. బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు.బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మాట్లాడుతూ మన భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారి జన్మదినం రోజున ఈ బాలల దినోత్సవం జరుపుకుంటామనే విషయం మనందరికీ తెలిసిందే. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి హసీనా,ఉపాధ్యాయులు,పి. ప్రశాంతి, జె. శ్రీదేవి,ఎం. భాగ్యలక్ష్మి,జి. అపర్ణ సి ప్రవలిక .జి. బాలీశ్వరమ్మ. కె పద్మమ్మ.%స్త్ర% స్రవంతి.బి. శారద. బి. శోభౌ.జ్యోతి కె. సరస్వతిజి. లక్ష్మిటి. రేణుక. స్వాతి.. సంధ్యా.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని జేపల్లి పంచాయతీలోని నెమలిగుట్టతండాకు చెందిన కొర్రవత్ దన్సింగ్ ఆనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయ ఏం తెలుసుకొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి సమకూర్చిన రూ. 5 వేలను కాంగ్రెస్ పార్టీ నాయకులు దన్సింగ్ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు నూర్వాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పవన్ నాయక్, శంకర్, గోపాల్, నిరంజన్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేవాలి...
## జిల్లా అడిషనల్ కలెక్టర్ సీతారామారావు...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం లేకుండా ఆరబెట్టుకొని తేవాలని నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సీతారామారావు తెలిపారు. గురువారం కల్వకుర్తి, మార్చాల గ్రామాల్లోని ధాన్య సేకరణ కేంద్రాలను ఆర్డీఓ శ్రీను నాయక్ తో కలిసి తనిఖీ చేశారు, ఈ సందర్భముగా అదన కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు తమ ధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్ తో పాటు, మద్దతు ధర 2330 రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు, ప్రతి రైతు ధాన్యంలో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా పూర్తిగా ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు, రైతుల పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పేర్కొన్నారు, ఆయన వెంట వివిధ శాఖల అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం.



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని బాలసదనంలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి. ముఖ్యఅతిథిగా అచ్చంపేట మండల ఆర్డిఓ, మరియు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి డి డబ్ల్యు ఓ రాజేశ్వరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి శ్రీశైలం, బల్మూరు సిడిపిఓ దమయంతి, బాలసదనం సూపరిండెంట్ భాగ్య, అచ్చంపేట సూపర్వైజర్ అమృత, బిపాషా, డిసిపియు సిబ్బంది మరియు బాల సదనం సిబ్బంది పాల్గొన్నారు.




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** భారతదేశం మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ యొక్క జన్మదినోత్సవాన్ని గురువారం బాలల దినోత్సవం గా ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మోడల్ స్కూల్ విద్యార్థులు వివేకానంద చౌరస్తాలో ఉన్న పండిత్ జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏం శ్రీనివాస్ గౌడ్, శివప్రసాద్, ఎం సువర్ణ, రాము, సతీష్ గౌడ్, అనూష ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో పీ యూ ను అత్యుత్తమ యూనివర్సిటీ గా తీర్చిదిద్దుతాం

### - పీ యూ రిజిస్ట్రార్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ చెన్నప్ప



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** గురువారం పరిపాలన భవనంలో పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ గా ప్రొఫెసర్ చెన్నప్ప బాధ్యతలు స్వీకరించారు. ఓయూలో వాణిజ్య శాస్త్ర విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న చెన్నయ్య పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ గారు, ఓఎస్డి టు వీసీ మధుసూదన్ రెడ్డి , పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజకుమార్, రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కుమారస్వామి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు.చెన్నప్ప కత్రేవుపల్లి గ్రామం, మక్తల్ మండలం నారాయణ పేట జిల్లాకు చెందినవారు. ఈయన తల్లిదండ్రులు లింగమ్మ- కురుమన్న వ్యవసాయదారుల కుటుంబం. ఈయన విద్యాభ్యాసము మొత్తము ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ బాయ్స్ జూనియర్ కాలేజ్ మహబూబ్నగర్లో, డిగ్రీ, పీజీ ఎంఫిల్, పీహెచ్డీ ఉస్మానియా యూనివర్సిటీ లో పూర్తి చేశారు. ఈయన ఉస్మానియా యూనివర్సిటీ వాణిజ్యశాస్త్ర విభాగంలో 33 ఏళ్లుగా బోధన, పరిశోధన పరిపాలనాభం గడించారు. ఈయన గతం లో డీన్ గా,ప్రిన్సిపాల్ గా, విభాగాధిపతి గా, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ గా, చీఫ్ వార్డెన్ గా ఎన్నో బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రొఫెసర్ చెన్నప్ప మాట్లాడుతూ, రిజిస్ట్రార్ గా నియమించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు అని, సొంత జిల్లాకు సేవ చేసుకునె అదృష్టంగా భావిస్తున్నానని, అందరి సహాయ సహకారాలతో పాలమూరు యూనివర్సిటీని అత్యుత్తమ యూనివర్సిటీగా నిలపడానికి ప్రయత్నం చేస్తానని, ఉపకులపతి సూచనల మేరకు బోధన, బోధనేతర ఉద్యోగుల సమన్వయంతో యూనివర్సిటీ నీ అగ్ర భాగాన నిలుపుతామని అన్నారు. రిజిస్ట్రార్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ చెన్నప్ప, అధ్యాపకులు, అధ్యాపకేతరులు, విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పీఎం విశ్వకర్మ ఎనిమిదవ బ్యాచ్ ప్రారంభించిన బీసీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ కలీల్



**పాలమూరు మేజర్ న్యూస్ :** జన శిక్షణ సంస్థాన్ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన పీఎం విశ్వకర్మ నైపుణ్య శిక్షణ ఎనిమిదో బ్యాచ్ ను నారాయణపేట జిల్లా బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అబ్దుల్ కలీల్ ఆ సంస్థ డైరెక్టర్ ఎన్ సుబ్బారెడ్డితో కలిసి గురువారం ప్రారంభించారు. వృత్తిదారులు నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, వృత్తిలో మెలకువలు నేర్చుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ భాస్కర్, జన శిక్షణ సంస్థ ఏపీఓ వనజాదేవి, ఆలియ సుల్తానా,సత్యనారాయణ రెడ్డి,సాయి కిరణ్ రెడ్డి,హర్షద్, బందగి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 14 ఏళ్లలోపు పిల్లల్ని పనిలో పెట్టొద్దు

### - జిల్లా కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పుట్టపాగ రఘుపతి




**పాలమూరు మేజర్ న్యూస్ :** 14 వేల లోపు పిల్లల్ని పనిలో పెట్టొద్దని పాఠశాలకు పంపించాలని జిల్లా కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పుట్టపాగ రఘుపతి అన్నారు. పాన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్, పిల్లలమర్రి రోడ్డు లోని అంధుల పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తున్నట్టు తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా కోర్టుకు సమాచారం ఇవ్వాలని, చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు కార్యక్రమంలో న్యాయవాదులు యోగేశ్వర్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మేస్త్రి దుర్మరణం...

### - బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి...



**బాలానగర్, మేజర్ న్యూస్ :** ఓ ఇంటి నిర్మాణంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు ఓ మేస్త్రి మృతి చెందిన విషాద ఘటన ఇది. మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండలం చిన్నరేవెల్లి గ్రామంలో కొల్లూరు ఆంజనేయులు అనే వ్యక్తి కొత్త ఇంటి నిర్మాణం చేపట్టారు. మేస్త్రి పని కోసం వచ్చిన మండల పరిధిలోని పెద్ద చెల్క తండాకు చెందిన గన్యా నాయక్ (50) గురువారం ఇంటి పైన మేస్త్రి పని చేస్తుండగా ప్రమాద భరితంగా ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లు దురదృష్టవశత్తు తగలడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడని కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. కోళ్ల ఫారం కోసం ఆంజనేయులు ఇంటి ముందు నుంచి వెళ్లిన విద్యుత్ వైర్ల వల్ల ఈ ప్రమాదం జరిగిందని! వాపోతున్నారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం, కోళ్ల ఫారం యజమాని భూసాని శ్రీనివాస్, మోహన్ రెడ్డి, ఇంటి యజమాని తదితరుల వైఫల్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని, వారిపై చర్యలు తీసుకుని తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు రాజాపూర్ ఎస్సై రవి నాయక్ తెలిపారు.

## అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సన్మానించిన దళిత సంఘాల ఉద్యోగులు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా ఎంపికైన వినీల్ కుమార్ కి సన్మానం దళిత సంఘాల నేతలు గురువారం ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. అచ్చంపేట మండలం సింగారం గ్రామానికి చెందిన సల్వాది బాలయ్య, హెడ్ కానిస్టేబుల్ చిన్న కుమారుడు వినీల్ కుమార్ రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంకు సాధించి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా ఎంపికయ్యారు. వీరు గత నెలలోనే ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఎంపికై ఉద్యోగంలో చేరారు. నెల వ్యవధిలో రెండు గెజిటెడ్ ఉద్యోగాలు సాధించారు. బాలయ్య పెద్ద కుమారుడు అనిల్ కుమార్ ట్రాన్స్కో లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా 2018 ఉద్యోగం సాధించారు. మారుమూల గ్రామంలో పేద కుటుంబంలో జన్మించి, కష్టపడి చదువుకొని, చిరు ఉద్యోగం పోలీసు కానిస్టేబుల్ గా ఉద్యోగ జీవితం ప్రారంభించిన బాలయ్య గారు తన ఇద్దరి కుమారులను ఉన్నత విద్యలు బి.టెక్ లు చదివించి వారిని గొప్ప ఉద్యోగాలకు ఎంపికయ్యే లా కృషి చేసిన ఆదర్శ తల్లిదండ్రులు బాలయ్య మరియు శశికళ లను అంబేద్కర్ సంఘాలు, దళిత సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు నాసర్, వెంకటేష్, రవిందర్, శ్రీనివాసులు, ఎన్. వెంకటేష్ , నిరంజన్, డి. శ్రీనివాసులు తదితరులు పుష్పగుచ్చం ఇచ్చి అభినందించి సన్మానించారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. - ఎస్సై శ్యంషుద్దీన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని మర్రిపల్లి తండా గ్రామపంచాయతీ పరిధిలో బోడబండ తండాలో గురువారం ఎస్సై శంషుద్దీన్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు ప్రస్తుతం జరుగుతున్న ఆన్లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు గ్రామంలో దాతల సహకారంతో సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకుంటే సీసీ కెమెరాలతో ఎంతో ఉపయోగపడుతుందన్నారు గ్రామంలో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు ఆన్ లైన్ ద్వారా ఎలాంటి లోన్లు తీసుకొని ప్రజలు మోసపోవద్దని అన్నారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంగోతు నరేష్ నాయక్, పీసీలు ఏడుకొండలు రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, జంగయ్య గ్రామస్తులు తావు నాయక్ , మల్లేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రంజాన్ నాయక్ , దీప్లా నాయక్ , దేశ్యనాయక్ , కపుర నాయక్ , ధర్మ నాయక్ , శక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్:** మండలంలో లాల్ కోట, తిరుమలాపూర్ అల్లిపూర్ గ్రామాలలో గురువారం బాలల దినోత్సవంతో పాటు జవహర్ లాల్ నెహ్రూ జయంతి ని ఘనంగా జరుపుకున్నారు.లాల్ కోట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆట పోటీలతో పాటు క్విజ్ ,వ్యాసరచన, ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన బాల బాలికలకు ఎంఈఓ మురళి కృష్ణ బహుమతులు అందజేశారు.బాల్యం ఎంతో విలువైనదని బాల్యంలో సన్మార్గంలో నడిచినప్పుడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ఎంఈఓ తెలిపారు.తిరుమలాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు మిఠాయిలు పంచి బాలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.అల్లిపూర్ గ్రామంలో విద్యార్థులు బాల కార్మికులు గా మార్చొద్దు, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలంటూ ప్లే కార్డ్స్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ పాఠశాలల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సహకార సంఘం వారోత్సవాలు....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో గురువారం అఖిల భారత 71వ సహకార సంఘం వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సంధర్భంగా పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి 7రంగుల జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 16న ఉదయం 10గంటల కు సహకార సంఘ కార్యాలయంలో పరిశ్రమల అభివృద్ధి, పెట్టు బడులు సంఘాల ద్వారా స్వయం ఉపాధి అవకాశాల పై రాష్ట్ర సహకార సంఘ అధికారులతో సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ శ్యామ్, డైరెక్టర్లు పుల్లారెడ్డి, రాము నాయక్, వెంకటయ్య, ఫరీద్, సీఈవో వెంకట్ రెడ్డి కార్యాలయ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

### దాతల సహకారంతో తాళ్లపల్లిలో సీసీటీవీలు ఏర్పాటు చేస్తాం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** గ్రామంలో నేరాల నివారణకు సత్వర సమాచార సేకరణకు సీసీటీవీ కెమెరాలు ఉపయోగపడతాయని స్థానిక ఎస్సై బి నరేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామంలో సిసివి టీవీ కెమెరాలు ఏర్పాటు విషయంపై గ్రామ పెద్దలకు, ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సిసి టీవీ కెమెరాల ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలు నిరోధించడంలో ఉపయోగపడతాయని కోరడంతో గ్రామంలోని దాతలు16 వేల రూపాయలు సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు కోసం వితరణ చేసినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు ఈ సందర్భంగా వితరణ చేసిన తాతలకు ఎస్సై కుడితజ్ఞతలు తెలిపారు. అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సై బి నరేష్ తో పాటు, హెడ్ కానిస్టేబుల్ నారాయణ, గ్రామ దాతలు, పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

### ఘనంగా బాలల దినోత్సవం...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, సుభాష్ నగర్ కాలనీలో ఉన్న అంగన్వాడి సెంటర్లలో గురువారం చిన్నారులతో ఘనంగా బాలల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, కార్యక్రమంలో గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏజాస్ అలీ, సుభాష్ నగర్ అంగన్వాడీ టీచర్ అలివేలు, కాలనీవాసులు, చిన్నారులు తదితరులు ఉన్నారు.

# క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ ప్రావీణ్యం ఉండాలి



**లింగాల, మేజర్ న్యూస్:** చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ విద్యార్థులు ప్రావీణ్యం ఉండాలని ఇందుకోసం ప్రభుత్వం విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇటువంటి పోటీలు దోహదపడుతాయని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. లింగాల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 11 నుంచి కొనసాగుతున్న గురుకులాల పదవ జోనల్ క్రీడలు గురువారం ఘనంగా ముగిసాయి. ఐదు జిల్లాల నుండి 13 గురుకులాల విద్యార్థులు జోనల్ క్రీడల్లో పాల్గొని తమ సత్తా చాటారు. ప్రిన్సిపాల్ బాలస్వామి అధ్యక్షతన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కనబర్చాలన్నారు. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కనబరిచే విధంగా చేయూతనందిస్తూ చదువుతో పాటు క్రీడలను సమదృష్టితో చూసే విధంగా ప్రోత్సహించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తూ తెలంగాణ విద్యార్థులు క్రీడలు రాణించే విధంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ ని నెలకొల్పాలని చర్యలు తీసుకుంటున్నారని ఇది శుభ పరిణామం అని అన్నారు. క్రీడల్లో మెలుకువలు నేర్చుకొని మంచి క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. ఎస్సై నాగరాజు మాట్లాడుతూ విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని దానికి ఎదురయ్యే అడ్డంకులను అధిగమించిన వారే లక్ష్య సాధకులు అవుతారని అన్నారు. విద్యార్థులు తనకి ఇష్టమైన రంగంలో అభిరుచి అలవర్చుకొని దానిలో మెలుకువలు నేర్చుకొని సాధన ద్వారా నైపుణ్యంసాధించి రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలస్వామి, జోనల్ క్రీడల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆదిబాబు, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు, శివ ఇందిరా, విజయలక్ష్మి నందిని తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** వరి ధాన్యం విక్రయంలో రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని జిల్లా సహకార సంఘం అధికారి రఘునాథరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార సంగం అధికారి రఘునాథ రావు , సంఘ అధ్యక్షులు ధ్యాసాని భాస్కర్ రెడ్డి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి నాణ్యత ప్రమాణాలు పాటించి ధాన్యం తీసుకోని రావాలన్నారు రైతులు కొనుగోలు కేంద్రానికి వచ్చే సమయంలో ఆదార్, వ్యవసాయ విశ్వనాధికారి ధ్రువికరణ పత్రము మరియు అనుసంధానం ఉన్న ఫోన్ ను తీసుకోని రావాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్ర ఇంచార్జ్ లకు తగిన సూచనలను, సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మధురావు మానిటరింగ్ ఆఫీసర్ గణేష్ , సంఘ ఉపాధ్యక్షులు మామిళ్ళపల్లి యాదయ్య, పాలక వర్గ సభ్యులు రాజమహేందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, అచ్యుతా రెడ్డి, లింగాస్వామి , ఉషన్న మండల వ్యవసాయ అధికారి నర్మద సంఘ సీఈఓ ధర్మవీర్,రైతులు, సంఘ సిబ్బంది మరియు సెంటర్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని పి పి సి లక్నారం సెంటర్ ను సందర్శించారు.

# టెండర్లు పూర్తికాగానే..పనులు ప్రారంభిస్తాం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి కొండపైకి ఎలివేటెడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 110 కోట్లు మంజూరు చేయడం.ఘాట్ రోడ్డు నిర్మాణానికి గాను ఈ నెల 10న సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయడం తెలి సిందే.. గురువారం ఆర్ అండ్ బి ఈ ఎన్ సి చీఫ్ సెక్రటరీ మోహన్ నాయక్ ఘాట్ రోడ్డు స్థలాన్ని పరిశీలించారు.ఘాట్ రోడ్డు నిర్మాణం సంబంధించిన గూగుల్ మ్యాప్ ఆధారంగా కొండ దిగువన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘాట్ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తికాగానే పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. గుట్ట పై గల రాళ్లను తొలగించకుండానే పిల్లర్ల ద్వారా కొండపైకి వంతెన నిర్మాణం చేపడతామని ఆయన తెలిపారు.కొండపైకి వెళ్లేందుకు 9 మీటర్లతో డబుల్ రోడ్డు వేస్తామన్నారు.కొండపై వాహనాల నిలిపేందుకు ఫ్లాట్ ఫామ్ స్థలాన్ని పరిశీలించా మన్నారు.ఘాట్ రోడ్డు నిర్మాణంలో భాగంగా పిల్లర్ల తో చేపట్టే వంతెన కింద భక్తులకు విడిది గదులను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నామన్నారు.ఈ ఎలివేటెడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్డు నిర్మాణంతో దేవస్థానానికి భక్తుల రాక పెరుగుతుందన్నారు.భవిష్యత్తులో జాతర మైదానంలో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయన్నారు.అంతకుముందు చీఫ్ సెక్రటరీ మోహన్ నాయక్ దంపతులు కొండపైకి చేరుకోగాని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అక్కడి నుంచి మంగళ వాయిద్యాలు నడుమ స్వామివారి ప్రధానాలయం కు చేరుకున్నారు.అక్కడ చీఫ్ సెక్రటరీ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.స్వామివారి ప్రధానాలయంలో ఈఎన్సీ చీఫ్ సెక్రటరీ దంపతులకు శాలువా, పూలమాలలతో సత్కరించారు.ఆలయ విశిష్టతను వివరించారు. వీరి వెంట దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, ఉంద్యాల శేఖర్, శ్రీధర్ రెడ్డి, రాములు, మాజీ దేవస్థాన చైర్మన్ ప్రతాపరెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారు.

# గురుకులాల జోనల్ క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులు



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల క్రీడా మైదానంలో ఈ నెల 11 నుంచి కొనసాగుతున్న గురుకులాల పదవ జోనల్ క్రీడలు గురువారం ఘనంగా ముగిసాయి. ప్రిన్సిపాల్ బాలస్వామి అధ్యక్షతన జరిగిన ముగింపు వేడుకల్లో ముఖ్యఅతిథిగా మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు, ఎస్సై నాగరాజు హాజరయ్యారు. 9 క్రీడాంశాలలో సాగిన హెూరాహెూరి పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అండర్– 14 కబడ్డీ విజేత అచ్చంపేట, రన్నర్ పెద్దకొత్తపల్లి, ఖోఖో విన్నర్ దామరగిద్ద, రన్నర్ లింగాల, టెన్ని కైట్ లో విజేత హేమ చరణ్ (బాలానగర్), శ్రీశాంత్ (జెపి నగర్), చదరంగం విజేత లింగాల, రన్నర్ జెపి నగర్, క్యారమ్స్ విభాగంలో భారత్, పౌలే( జెపి నగర్) రన్నర్ అభినయ్, సిద్ధార్థ (పెద్దకొత్తపల్లి) ఛాంపియన్షిప్ అచ్చంపేట నిలిచింది. అండర్– 17 విభాగములో కబడ్డీ విజేత ఇటిక్యాల, రన్నర్ దేవరకద్ర , ఖోఖో విజేత దామరగిద్ద, రన్నర్ జెపి నగర్, వాలీబాల్ విజేత ఐజ, రన్నర్ అచ్చంపేట, బాల్ బ్యాడ్మింటన్ విజేత ఇటిక్యాల ,రన్నర్ లింగాల, హ్యాండ్ బాల్ విజేత బాలనగర్, రన్నర్ అచ్చంపేట, ఫుట్ బాల్ విజేత విపనగండ్ల, రన్నర్ లింగాల, టెన్ని కైట్ డబుల్స్ నవీన్ (జెపి నగర్) శరత్ చంద్ర (బాలానగర్), చెస్ విజేత దామరగిద్ద ,రన్నర్ గద్వాల, క్యారమ్స్ అజయ్, అరుణ్ (ఐజ) శివశంకర్, చరణ్ (విపనగండ్ల) చాంపియన్షిప్ జెపి నగర్, అండర్ –19 విభాగంలో కబడ్డీ విజేత లింగాల, రన్నర్ ఇటిక్యాల, ఖోఖో విజేత జెపి నగర్, రన్నర్ మదనాపురం, వాలీబాల్ విజేత లింగాల, రన్నర్ ఐజ, బాల్ బ్యాట్మెంటన్ విజేత ఇటిక్యాల ,రన్నర్ లింగాల, హ్యాండ్ బాల్ విజేత జెపి నగర్ ,రన్నర్ ఐజ, ఫుట్ బాల్ విజేత విపనగండ్ల ,రన్నర్ బాలనగర్, టెన్నికాయిట్ విజేత జగదీష్ (బాలనగర్), రన్నర్ నితీష్ (జె పి నగర్), చెస్ విజేత లింగాల, రన్నర్ ఐజ, క్యారమ్స్ చరణ్, ఆకాష్ ఐజ ,రన్నర్ ఐజ , ఛాంపియన్షిప్ లింగాల, వ్యక్తిగత విభాగములో ఛాంపియన్ అండర్' 14లో విశాల్ (మదనపురం) అండర్ –17 మల్లేష్ నాయక్ (జెపి నగర్) అండర్ –19 గణేష్ (లింగాల) సత్తా చాటారు. అదేవిధంగా అథ్లెటిక్ పోటీల్లో ప్రావీణ్యం కనబరిచిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ క్రీడల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆదిబాబు, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉల్లంగొండ్ల రాజు,మల్లేష్, శివ, ఇందిర విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిర్సనగండ్ల దేవాలయంలో సాముహిక సత్యనారయణ స్వామి వ్రతాలు



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని సిర్సనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం సాముహిక సత్యనారయ ణ వ్రతాలు, నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ. ఈవో ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు స్వామి వారికి రద్రాభిషేకం, బిల్వార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్తిక మాసంలో దేవాలయం వద్ద లక్ష దీపోత్సవం కార్యక్రమం అదేవిధంగా ప్రతి అమావాస్య, పౌర్ణమి, ప్రతి శనివారం. పండుగ పర్వదినాల్లో భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సాముహిక సత్యనారయణ స్వామి వ్రత వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయ వతం చేయాలని వారు కోరారు.

## కొనుగోలు కేంద్రాలను తనఖీ చేసిన అదనపు కలెక్టర్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గోపాల్పేట లో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు గురువారంనాడు ఆకస్మికంగా తనఖి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే వరి ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని రైతులను అడిగి తెలుసుకున్నారు వరి ధాన్యం తాలు చెత్త ఉంటే కొనుగోలు కేంద్రం దగ్గర ఫ్యాన్ ద్వారా తూర్పు పట్టి తీసుకోవాలని సూచించారు కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం తీసుకున్నక్క వివరాలు అదే రోజు ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు ఆన్లైన్లో నమోదు చేయడం వల్ల రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరగా జమ అవుతాయని తెలియజేశారు కొనుగోలు కేంద్రాల్లో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని రైతులకు నష్టం జరగకుండా చూడాలని తెలిపారు ఆయన వెంట తహసిల్దార్ తిలక్ రెడ్డి ఆర్ఐ యాదయ్య ఏఈఓ నాగరాజు తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాల్పేట మండల కేంద్రంలో కమ్మరి యశోదమ్మ అనారోగ్యంతో మృతిచెదనంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు వెంకటయ్య బాలయ్య యాదగిరి వెంకటేష్ తెలుగు బాలయ్య కర్రెల శ్రీరాములు కొంకల కృష్ణయ్య నాగరాజు రాములు శివాలు సామెల్ శ్రీశైలం తదితరులున్నారు.

## సీబీఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని తిమ్మాయిపల్లి ప్రాథమిక పాఠశాలకు సీబీఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఆధ్వర్యంలో సమకూర్చిన సౌండ్ సిస్టంను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ చిక్కుడు అనురాధకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపతిరావు, జైపాల్, నాగర్జున, వెంకటేష్ రామస్వామి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు వడ్డే రాములు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం ద్వారకా నగర్ గ్రామంలో మిత్రులతో కలిసి నూతన వధూ వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు వడ్డె రాములు శ్రీనివాస్, సాయిలు యాదవ్, ఆంజనేయులు, దేశి వెంకటేష్, రాములు యాదవ్ పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించిన వాకిటి సత్యం



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనపూర్ మండలం లోని అజ్జకొల్లు గ్రామం లో బోయ చింతలన్న కుమారుడి వివాహము అదేవిదంగా తెలుగు శ్రీనివాసులు కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కురువ నరసింహులు, రాములు గౌడ్, పరశురాం రెడ్డి, తిరుమలాయ పల్లి మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య,వాకిటి వెంకటన్న, రాములు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి..

- బి ఆర్ ఎస్ నేతల ఆరోపణలు అవివేకం..
- వేరుశనగ ను గత ప్రభుత్వం కొనుగోలు చేసిందా!!
- రాజకీయ ప్రయోజనాల కోసమి ఆరోపణలు..
- వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బీ శ్రీనివాస్ గౌడ్ విమర్శ





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే తమ ఏకైక లక్ష్యం అని రైతుల శ్రేయస్సు కోసం తాను నిరంతరం రైతుల పక్షాన పనిచేస్తానని రైతు కష్టం నష్టం తెలిసిన తాను ఎప్పుడు కూడా రైతులకు వ్యతిరేకం కాదని కొంతమంది టీఆర్ఎస్ పార్టీ నాయకులు పనిగట్టుకొని తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు, గురువారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతు ప్రభుత్వం గా ఈ రాష్ట్రంలో పనిచేస్తుందని గతంలో 10 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎప్పుడైనా ప్రభుత్వపరంగా వేరుశనగ పంటను కొనుగోలు చేసినట్లు చూపించాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన నిరంజన్ రెడ్డి తో పాటు వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఆ పార్టీ నుంచి ముగ్గురు నాయకులు పనిచేసిన రోజుల్లో వేరుశనగ పంటను ఎందుకు ప్రభుత్వపరంగా కొనుగోలు చేయలేదని దానికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు, టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల సమస్యలు పట్టించుకోకుండా కేవలం రైతుబంధు పేరుతోన కాలయాపన చేస్తూ రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీలను ఎత్తివేసిన విషయం గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఈ రాష్ట్రంలో రైతులకు అన్ని రకాల సబ్సిడీలు ఎరువులు ,విత్తనాలు, క్రిమిసంహారక మందులు ఇన్పుట్ సబ్సిడీ వంటి అనేక సబ్సిడీలను ప్రవేశపెట్టి రైతుల సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక పార్టీగా కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు, ఈ మధ్యకాలంలో ఇతర మండలాలకు చెందిన రైతులు పండించిన పంటను వనపర్తి మార్కెట్ కు తరలించడం వల్ల కొంత ఇబ్బంది ఎదురైందని ప్రభుత్వపరంగా ప్రతి చోట పిఏసిఎస్ లు, ఐకెపిలు, మెప్మా, ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ కొంతమంది రైతులు వనపర్తి మార్కెట్ కు తరలిస్తున్నారని ఆయా ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నప్పటికీ రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఇతర మార్కెట్ యార్డుల ధరలను ఎప్పటికప్పుడు నిషితంగా పరిశీలిస్తున్నామని ఎక్కడలేని విధంగా వనపర్తి మార్కెట్ యార్డులో రైతులకు గిట్టుబాటు ధర కనిపిస్తున్నామని వరి ధాన్యంలో తేమ శాతం 14 శాతం కంటే ఎక్కువగా ఉన్నందున ఐకెపి, పిఏసిఎస్, మెప్మా అధికారులు వరి ధాన్యం కొనుగోలు చేయలేదని కేమశాతం ఏకంగా 30% ఉండడం వల్లనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయలేకపోతున్నారని ఈ విషయం గుర్తు ఎరగని టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు చేయడం తగదని అన్నారు, అయినా ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శక్తిమంతుని లేకుండా కృషి చేస్తున్నామని వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న చాటకూలి కార్మికుల సమస్యలు గత 50 సంవత్సరాల నుంచి పెండింగ్ ఆవిష్కృతంగా పెండింగ్లో ఉందని అలాంటి సమస్యను పరిష్కరించే దిశలో తాము కృషి చేస్తున్నామని తొందరలోనే చాటకూలి కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నామని అన్నారు, కేవలం ప్రభుత్వం వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేస్తుందని ఎప్పుడు కూడా వేరుశనగ పంటను ఏ ప్రభుత్వం కూడా కొనుగోలు చేయలేదని అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి మార్కెట్ కు ధాన్యం తరలించే రైతుల పట్ల వచ్చే రైతుల పట్ల మార్కెట్ యార్డులో పని చేస్తున్న కార్మికులు అధికారులు రైతులకు సహకరించాలని ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు, రైతు కుటుంబంలో జన్మించిన తాను రైతుల సమస్యలు బాగా తెలుసు అని అందుకే రైతులకు అందుబాటులో ఉండు ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నానని ఉమ్మడి జిల్లాలోని గద్వాల, నారాయణపేట, జడ్చర్ల, నాగర్ కర్నూల్ తదితర మార్కెట్ లో లభించని మద్దతు ధర వనపర్తి వ్యవసాయ మార్కెట్లో రైతులకు లభిస్తుందని జీర్ణించుకోలేని కొంతమంది తప్పుడు ఆరోపణలు తప్పుడు ప్రచారాలు చేయడం మానుకొని అభివృద్ధికి సహకరించాలని సూచనలు సలహాలు ఇస్తే స్వీకరిస్తామని అంతే తప్ప అనవసరమైన ఆరోపణలు చేయడం తగదని ఆయన ఈ సందర్భంగా అన్నారు, మార్కెట్ యార్డులో ఏ సమస్య వచ్చినా అధిగమిస్తూ ముందుకు సాగుతామని తాను మార్కెట్ కమిటీ చైర్మన్ గా గతంలో పనిచేసిన రోజుల్లో కూడా ఏ ఒక్క సమస్య కూడా రైతులకు దరిచేరకుండా చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు, ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాంతన్న, ఉమేష్, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులకు జివో 60 ప్రకారం వేతనాలు పెంచాలి.

- మూడు నెలల పెండింగ్ జీతాలు తక్షణమే అందించాలి.
- సురేష్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి.




**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం జీత భత్యాలు పెంచాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి డిమాండ్ చేశారు.గురువారం రేవేల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్ర పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికుల సమస్యలపై కార్మిక సర్వే నిర్వహించి అనంతరం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ మాట్లాడుతూ:-గత పాలకుల వివక్ష, ఆనాటి వైద్య శాఖ అధికారుల అలసత్వం కారణంగా రేవేల్లి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం 30 పడకల స్థాయి నుండి 15 పడకలకు తగ్గించారని దీని ఫలితంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందకపోవడమే కాకుండా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య కూడ తగ్గిపోయిందని దీని ఫలితంగా కార్మికులపై అదనపు పని భారం పెరిగిందని ఆయన అన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం 12093 రూపాయలు వేతనాలు చెల్లించాలని కానీ వెంకటయ్య ఏజెన్సీ కాంట్రాక్టర్ గత రెండు సంవత్సరాలుగా కేవలం ఎనిమిది నుంచి తొమ్మిది వేలు మాత్రమే చెల్లిస్తున్నారని అవి కూడా నెలల తరబడి పెండింగ్ లో ఉంచితే కార్మికుల జీవనం సాగేది ఎలా ప్రశ్నించారు.పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపుల్లో పారదర్శకత లేదని ఇష్టం వచ్చినట్టు కార్మికుల వాట నుండి కటింగ్ చేసిన డబ్బుల తోనే ఏజెన్సీ వాట కూడా చెల్లించినట్లు చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆసుపత్రి కార్మికులు నారాయణమ్మ,ఇందిరమ్మ,ఆశభీ,జహేర భీ, లక్ష్మమ్మ, లక్ష్మి దేవమ్మ,సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం....

### 7,33,152. ప్రభుత్వ ఖజానాకు రాబడి. - ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో వివిధ కేసులలో పట్టుబడ్డ 24 వాహనాలను గురువారం వేలం వేయడం జరిగిందని కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 వాహనాలకు గాను 11 వాహనాలు మాత్రమే వేలం పాట పాడి అభ్యర్థులు దక్కించుకోవడం జరిగిందన్నారు, నాలుగు ఫోర్ వీల్ వాహనాలు, ఏడు ద్విచక్ర వాహనాలు అమ్మకం ద్వారా జీఎస్టీ తో కలిపి ఏడు లక్షల 33,152 రూపాయలు రాష్ట్ర ఖజానాకు రావడం జరిగిందని సీఐ తెలిపారు, ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రొఫెషనల్ అండ్ ఎక్సైజ్ అధికారిని గాయత్రీ దేవి, ఎక్సైజ్ ఎస్సై వివేక్, సిబ్బంది సిరాజ్, రఘు, దుద్య, మహేష్, నార్య, భీమమ్మ, జ్యోతి, కృష్ణవేణి, మాధవి తదితరులు ఉన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**అమరచింత, మేజర్ న్యూస్:** మాజీ ప్రధానమంత్రి దివంగత జవహర్ లాల్ నెహ్రూ యొక్క జన్మదిన పురస్కరించుకొని గురువారం అమరచింత మున్సిపాలిటీ లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణ తో, పట్టుదలతో విద్యాభ్యాసమును కొనసాగించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి సూచించారు. అలాగే ప్రైవేట్ పాఠశాల లోని విద్యార్థులు నెహ్రూ వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పట్టణంలోని సిద్ధార్థ టెక్నో ప్లే స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్గీయ పరదేశి నాయుడుకు ఘన నివాళులు అర్పించిన ఎస్పీ డి.జానకి



**పాలమూరు మేజర్ న్యూస్ :** స్వర్గీయ పరదేశి నాయుడు వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ శ్రీమతి డి. జానకి పరదేశి నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు గౌరవంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ పరదేశి నాయుడు పోలీసు కుటుంబానికి గర్వకారణమని విధి నిర్వహణలో ఆయన చూపిన ధైర్యం ప్రతి పోలీసుకు స్ఫూర్తిదాయకంగా నిలిచిపోయిందన్నారు. ప్రతి ఒక్కరు ఆయన త్యాగాలను గౌరవించి సమాజంలో శాంతి స్థాపనలో తమ పాత్రను పోషించాలని సూచించారు. పరదేశి నాయుడు విధి నిర్వహణలో తన ప్రాణాలను అర్పించి క్రమశిక్షణ, ధైర్యసాహసాలకు పేరుగా నిలిచిపోయారన్నారు. పరదేశు నాయుడు ఘటనలో మరణించిన ఇతర సిబ్బంది అమరవీరుల త్యాగాలకు గౌరవ సూచకంగా ప్రత్యేక పుష్పాంజలి అర్పించిరెండు నిమిషాలు మౌనం పాటించారు. సమాజంలో శాంతి, భద్రతను కాపాడటంలో పోలీసు అధికారుల పాత్ర, కష్టసాధ్యమైన బాధ్యతలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పరదేశి నాయుడు విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు తెలిపారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు రాములు, సురేష్ కుమార్, వర్టికల్ డి ఎస్పీ సుదర్శన్, డీసీ ఆర్బి డి.ఎస్.పి రమణా రెడ్డి, ఏ ఓ రుక్మిణి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 26 న ధర్మం గెలిచిన విజయోత్సవ సభ

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈనెల 26న సూర్య పేట్ లో టిఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్మం గెలిచిన విజయోత్స సభను జమ్మిగడ్డ సుమంగళి ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నామని సభను విజయవంతం చేయాలని టిఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు శిరస్సునుల బాలరాజ్ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ కళాభవన్లో కరపత్రం విడుదల చేశారు. సభకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మాదిగ మాదిగ ఉపకులాలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ,మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కిందింటి కేశవులు పాల్గొన్నారు.

## అంత్వార్ లో ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం అంత్వార్ గ్రామంలో గురువారం బిజెపి ఆన్లైన్ సభ్యత్వ కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణపేట మండల అధ్యక్షులు సాయిబన్న పాల్గొని ధర్మరక్షణ,దేశ హితం కోసం బిజెపి లో చేరి ప్రధాని నరేంద్ర మోడీ కి బాసటగా నిలువలని కోరారు.దేశ అభివృద్ధి బిజెపికే సాధ్యమని అన్నారు.ఆనమ్మకంతోనే మూడోసారి కేంద్రంలో ప్రజలు బిజెపికి అధికారం కల్పించారని అన్నారు. రాష్ట్రంలోనూ బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ కోసం బిజెపి సభ్యత్వం పొందాలని కోరారురాష్ట్రంలో ప్రజా స్వామ్యం ఖూనీరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఆపార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ మాత్రం చేతిలో రాజ్యాంగం పట్టుకుని తిరుగుతాడనీ మండల బిజెపి అధ్యక్షుడు శాయిబన్న,ఓబీసీ మోర్చా నాయకుడు రామకృష్ణ విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రామకృష్ణ , బీజేవైఎం మండల అధ్యక్షులు కార్తీక్ మండల సీనియర్ నాయకులు ఏ. భాస్కర్ గౌడ్ గ్రామ కమిటీ నాయకులు శివశంకర్ గౌడ్ హొటలు శీను పెద్ద నరసింహ రెడ్డప్ప బాబు భాను కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎస్.జి అండర్ 14 రాష్ట్రస్థాయి వాలీబాల్ అబ్జర్వర్ సాయినాథ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ అండర్ 14 వాలీబాల్ టోర్నమెంట్ ఆబ్జర్వర్ గా బి. సాయినాథ్ ఎంపికయ్యారు. ఈనెల 17 నుండి 19 వరకు చేగుంట మెదక్ జిల్లా లో జరిగే స్కూల్ గేమ్స్ అండర్ 14 బాలుర వాలీబాల్ తెలంగాణ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కు అబ్జర్వర్ గా బి సాయినాథ్ ఎంపికినందిన నారాయణపేట జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు చెన్నారం వెంకటప్ప, బాలరాజ్ జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు యువకులు, క్రీడాభిమానులు అభినందనలు తెలియజేశారు.

### ప్రధాని నిర్ణయం పట్ల హర్షం - మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : మాతృ భాషలో వైద్య విద్య అందించాలని కేంద్రప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం హర్షణీయం అని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మాతృ భాషలో వైద్య విద్య పొందితే అనేక మంది డాక్టర్లు అవుతారని దీంతో ప్రజలకు మెరుగైన వైద్యం లభిస్తుందని అన్నారు.రానున్న 5 ఏళ్లలో 75 వేల ఎంబిబిఎస్ సీట్లు రానున్నాయని అంతమంది డాక్టర్లు తయారు అవుతారని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు.ఇది పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.

## మేడికొండ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోనీ మేడికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజు పండిట్ జోహార్ లాల్ నెహ్రూ జన్మదినం మరియు జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో బాలల దినోత్సవంను ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు తిమ్మారెడ్డి మాట్లాడుతూ పిల్లలకు నిర్బంధ విద్య కాకుండా స్వేచ్ఛతో కూడిన విద్యను అందించే వారి మానసికంగా దృఢంగా ఉంటూ విద్యలో ఉన్నతంగా రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## మీ - సేవ కేంద్రాలు అంకితభావంతో పనిచేయాలి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో మీ - సేవ కేంద్రాలు అంకితభావంతో పనిచేయాలని ఈడియం శివ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మీ సేవ నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మీసేవ నిర్వాహకులు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలన్నారు. మీ సేవలో కొత్త సర్వీసులు వాటి ప్రాధాన్యత పై ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ప్రతి మీ సేవ కేంద్రంలో ఆధార్ యు సి ఎల్ ఏర్పాటు చేసేందుకు ఈ.ఎన్.డి. కి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. అలాగే సదరం, ధరణి, బ్యాంకింగ్, నాన్ అగ్రికల్చర్ లాంటి అన్ని రకాల సేవలను ప్రజలకు అందించే విధంగా మీ సేవలో చేర్చే అంశాన్ని ఉన్నతాధికారులకు పంపానున్నట్లు తెలిపారు. మీసేవ కేంద్రాలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సేవలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అందరూ మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండి చట్టాలపై అవగాహన ఉండాలి - అలంపూర్ జూనియర్ సివిల్ జడ్జ్ మిథున్ తేజ



**అలంపూర్ మేజర్ న్యూస్:** బాలల దినోత్సవం సందర్భంగా ప్రతి విద్యార్థి ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు తెలుసుకొని విద్యార్థి దశ నుండి చట్టాల పట్ల అవగాహన ఉండాలని ఆలంపూర్ జూనియర్ సివిల్ జడ్జి మిథున్ తేజ అన్నారు. గురువారం రోజు అలంపూర్ మున్సిపాలిటీ లోని ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ హరిజనవాడ పాఠశాలలో ఏర్పాటుచేసిన బాలల దినోత్సవం న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి చట్టాల పట్ల విద్యార్థులు అవగాహన ఉండాలని అన్నారు చట్టంలో బాలల కోసం ప్రత్యేక చట్టాలు ఉన్నాయని తెలిపారు అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు జడ్జి కి శాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగరాజు యాదవ్ గజేంద్ర గౌడ్ శ్రీమతి రాజేశ్వరి వెంకటేష్ తిమ్మారెడ్డి బాలాపూర్ ఏఎస్ఐ భాష తదితరులు పాల్గొన్నారు.

### రుసుంపల్లి గ్రామంలో ఆరవ రోజు సర్వే చేసిన ఎన్యుమరేటర్లు



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలంలోని రుసుంపల్లి గ్రామంలో ఆరవ రోజు సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే చేయడం జరిగింది. గ్రామంలోని ప్రజల ఇండ్ల దగ్గరకు ఎన్యుమరేటర్లు వెళ్లి గ్రామ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అన్ని రకాల సమాచారం రాసుకుంటున్నారు. సర్వేలో ఎన్యుమరేటర్ పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ కలివేరిగ వెంకటయ్య గౌడ్,వడ్డె వెంకటయ్య,కలివేరిగ రవి గౌడ్ పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ డి. జానకి



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ డి. జానకి గురువారం దర్మాపూర్ గ్రామ ప్రాథమిక వ్యవసాయ రుణ సంఘం ( పిఎసిఎస్ ) ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో మాట్లాడి, కొనుగోలు ప్రక్రియ, సౌకర్యాలు, రైతులకు అందిస్తున్న సేవల వివరాలు తెలుసుకున్నారు. రైతులు తమ పంటలను సులభంగా విక్రయించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలనుఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. సందర్శించిన వారిలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ గాంధీ, ఎస్ఐ పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత నాగర్ కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ లింగాల పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**లింగాల, మేజర్ న్యూస్:** సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని నాగర్ కర్నూల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వైభవ్ గైక్వాడ్ అన్నారు. గురువారం లింగాల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎస్టి బాలుర వసతి గృహం కొనసాగుతున్న పాత పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలు క్షీణించకుండా పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తున్నదని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడేదే లేదని, పోలీసులు ప్రజలకు రక్షణ కవచంలా పనిచేయడమే ప్రధాన ధ్యేయమన్నారు. సమాజంలోని సాంఘిక దురాచారాలను రూపుమాపాలని అన్నారు. డ్రగ్స్ వాడటం చట్టరీత్యా నేరమని అన్నారు. సరదాల కోసం డ్రగ్స అలవాటు చేసుకుంటే అది భవిష్యత్తును నాశనం చేస్తుందని, డ్రగ్స్ నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు బానిస కావద్దని సూచించారు. డ్రగ్స్ వాడటం వల్ల కలిగే అనార్థాలు, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా పై గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. యువత సన్మార్గంలో ప్రయాణిస్తూ సామాజిక సేవలో ముందంజలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లింగాల ఎస్సై నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రత తోనే ఆరోగ్యం.... కౌన్సిలర్ గోరెటి శ్రీనివాసులు....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రత తోనే ఆరోగ్యంగా ఉంటారని ఏడో వాడు కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఏడో వార్డులో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముండ్ల చెట్లను, చెత్తా చదరాన్ని, డ్రైనేజీని జెసిపి, డోజర్ సహాయంతో శు భ్రం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడో వార్డు అభివృద్దే లక్ష్యంగా, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టడం జరిగిందని శ్రీనివాసులు వివరించారు, కాలనీలో ఎలాంటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు ప్రజల మధ్యలో ఉండి పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు, ప్రజలకు ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు, శుభాన్, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి అన్నారు. గురువారం మండల మార్కెట్ యార్డు యందు గ్రామైక్య సంఘం 2 . వారు వద్ల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలకపల్లి, రాకొండ, పర్వతాపూర్, దాసిపల్లి గౌరెడ్డిపల్లి రామిరెడ్డిపల్లి వంటి గ్రామాలలో వరి పండించిన రైతులు ప్రభుత్వము చేపడుతున్న మద్దతు ధర ఏ గ్రేడు వడ్లకు 2320 సాధారణ వడ్లకు 2300 . తేమశాతం 14 ఉండవలెనని ప్రతి రైతు ఒడ్లు వరి తీసుకొని వచ్చేటప్పుడు వ్యవసాయ అధికారి చేత ధ్రువీకరణ పత్రముతో పాటు ఆధార్కు మొబైల్ నెంబరు లింకు ఉన్న ఫోన్ నెంబర్ మాత్రమే తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, తెలకపల్లి గ్రామ సంఘం 2 .కార్యదర్శి ఆఫ్రిన్ . కోశాధికారి భాగ్యలక్ష్మి ,ఏపియంబి నిరంజన్ సిసి నరసింహ, వివోఏ ఫర్హాద్ బేగం, ఎక్స్ ఎంపీపీ . వారణాసి శ్రీనివాసులు . గుగ్గిల ప్రకాష్ .పెద్దపల్లి. వెంకటయ్య గౌడ్ . బాల గౌడ్ . నరేందర్ గౌడ్. బాలగౌడ్. నారాయణ గౌడ్ బొప్పెల్లి నిరంజన్ మాజీ ఎంపిటిసి వట్టిపల్లి నరసింహ డిప్యూటీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి....
## -ఎంటీఓ ఆర్ఎస్ఐ శివ శంకర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ట్రైనింగ్ సెంటర్ ఎం టి ఓ ఆర్ ఎస్ ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్ విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్విరామంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉన్న మోటార్ వాహనాల యొక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## బాల కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట బాల కేంద్రంలో గురువారం ఘనంగా బాలలదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేటిబాలలే రాబోవుకాలంలో దేశానికి ఉపయోగపడే మార్గ దర్శకులని దేశ సంస్కృతి సాంప్రదాయలను నలు దిశలో చాటలని ముక్యంగా తల్లిదండ్రులతోపాటు సమాజంలో పెద్ద వారిని గౌరవించాలని బాలకేంద్ర కన్వీనర్ జిల్లా విధ్యాశాఖాధికారి అబ్దుల్ ఘని అన్నారు బాలకేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు 3రోజుల పాటు నిర్వహించిన నృత్యం పాటలు చిత్రాలేఖనం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు అనంతరం చిన్నారుల చేత కేక్ కట్ చేయించారు ఈ కార్యక్ర మంలో స్త్రీ వైద్య నిపుణు రాలు డాక్టర్ గీతవిశ్వనాథ్ జనరల్ ఫిజిషియన్ గందె కార్తీక్ ప్రధానోపాధ్యాయులు కె నారాయణ బాలకేంద్ర సిబ్బంది మహి పాల్ రెడ్డి సంగనర్సింహులు వసంత్ లక్ష్మన్ రామ కృష్ణ కళ్యాణి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల సస్యరక్షణ కు అధికారులను సంప్రదించాలి...



**కోస్గి మేజర్ న్యూస్:** రైతులు పంట సస్యరక్షణ చర్యలకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని గుండుమాల్ మండల వ్యవసాయ అధికారిణి రేష్మ రెడ్డి తెలిపారు. గురువారం గుండుమల్ గ్రామం లో వేరుశెనగ పంటల ను సందర్శించారు .వేరుశెనగ పంట తొలి పూత దశ లో ఉన్నందున ఎకరాకు 200 కేజీల జిప్సం చల్లుకోవాలనీ సూచించారు. జిప్సం ను మొక్కల మొదళ్ళ దగ్గర సలాల్లో వేసి కలుపు తీసి మొక్కల మొదళ్లకు మట్టిని వేయాలి.వేరుశనగ ఆకులు చిన్నగా మారి గుబురుగా కనబడితే అది జింకు లోపంగా నిర్ధారించి జింకు లోపం సవరణకు ఎకరానికి 400 గ్రాముల చొప్పున జింక్ సల్ఫేట్ ను 200 లీటర్ ల నీటిలో కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలని సూచించారు.రైతులు పంటల సస్య రక్షణ కి సంబంధించి వ్యవసాయ అధికారులను సంప్రదించి మందులను వాడాలని సూచించారు. ఇట్టి సందర్శన లో ఏఈ లు తిరుపతి, హర్షవర్ధన్,నరేందర్ లతో పాటు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన సంగమ పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో గురువారం బాలల దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోనీ శ్రీ జ్ఞాన సంగమ ఇంగ్లీష్ మీడియం ప్రైవేటు పాఠశాలలో కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారులకు ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్, పాఠశాల ప్రిన్సిపాల్ సాన బేగం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో మధు మెహవ్యాది నియంత్రణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** చిరుదాన్యాలతో మధు మెహవ్యాధి అదుపులో పెట్టుకోవచ్చునని వాకింగ్ యోగ ధ్యానం నిత్యం గంట పాటు చేయలని ముఖ్యంగా జీవన శైలిని మార్చుకొవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై మల్లి కార్జున్ అన్నారు గురువారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలోప్రపంచ మధు మెహవ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా ఆసుపత్రిఆవరణలో నిర్వహించిన ఉచిత మధు మెహ శిభిరం లో 100మందికి పైగా పాల్గొనగా ప్రముఖ జనరల్ ఫిజీషియన్ గందె కార్తీక్ కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించి తగు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డా "యం ప్రసాద్ శెట్టి కోశాధికారి డాక్టర్ గీత, డాక్టర్ జయచంద్రమోహన్ డాక్టర్ పద్మకళ రాజేష్ దీపికశెట్టి గగన్ రిషి.తదితరులు పాల్గొన్నారు.

## అవధూత మఠంలో మహిళలకార్తీక పూజలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సద్గురు అవదూత నర్సింహా స్వామి మఠంలో గల రుక్మిణి పాండు రంగస్వామి వారికి గురువారం కార్తీక మాసం పూజలు మహిళలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రామకృష్ణ మంత్రోచ్చారాణాలతో అమ్మవారి స్వామి వారి మూల విరాట్ విగ్రహలకు మహా అభిషేకం రుక్మిణి పాండు రంగ స్వామి వారి 108నామస్మరణ పఠనం, పుష్పాభిషేకం, తులసి అభిషేకంపంచామృతాభిషేకం,భజన సంకీర్తన ,నైవేద్యం, మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కులగణనలో 45 వ కాలం తొలగింపు అంటే సంచార జాతులకులాలను అవమానించినట్టే ....



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో భాగంగా 45 వ కాలం తొలగించడం వల్ల సంచార జాతులను అవమానించినట్లే అని నారాయణ పేట జిల్లా సంచార జాతుల అధ్యక్షుడు జోగి రాజు మండిపడ్డారు.స్వాతంత్రం వచ్చి 77సంవత్సరాలు అయినప్పటికీ సంచార ,అర్ధసంచార కులాలు వీరి జీవన విధానంలో ఏ మార్పు రాలేదన్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు ఎన్ని మారుతున్న సంచార జాతులపై ఉన్న వివక్ష మారడం లేదు. ఈ కులాలకు కుల గణన ద్వారా సంచార జాతి కులాల బతుకులు మారుతాయి అని ఆశించాం.కానీ మా యొక్క స్థితిగతులు ప్రభుత్వానికి తెలియజేసే క్రమంలో కుటుంబ యజమాని మరియు కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాల సేకరణ 45 కాలంలో మీరు నోటిపై చేయబడిన సంచార/ పాక్షిక సంచార తెగకు చెందిన వారా .?(%ణచీ%) అనే కాలాన్ని తొలగించి రాష్ట్ర సంచార జాతుల కులాల కుటుంబాలకు అన్యాయం చేశారు.ఇకనైనా పాలకపక్షంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ ప్రతిపక్ష హోదాలో ఉన్నటువంటి బి ఆర్ ఎస్ ,బిజెపి పార్టీలు తమవైఖరిని మార్చుకొని మా సంచార జాతుల అభివృద్ధి కోసం పాటుపడాలని కోరుకుంటున్నామన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** వాలీబాల్ పోటీలకు విఠలాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శిరీష ఎంపికైనట్లు పాఠశాల పిడి వేణుగోపాల్ తెలిపారు.ఈనెల 13న ధన్వాడ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి పాలమూరు జిల్లా అండర్ 14 బాలికల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 16న మెదక్ జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి అండర్ 14 విభాగంలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆశన్న, గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం గురువారం పాఠశాల ఆవరణలో అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పిడి వేణుగోపాల్ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతంలో చదువుతున్న విద్యార్థిని రాష్ట్రస్థాయి క్రీడలకు శిరీష ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను కనబరిచి ఉత్తమ క్రీడాకారిణిగా గెలుపొందాలని ఆకాంక్షించారు. పాఠశాల విద్యార్థులు శిరీష రాష్ట్రస్థాయిలకు ఎంపిక కావడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందనన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మిడ్జిల్ లో సహకార సంఘం జెండా ఆవిష్కరణ



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :**సహకార సంఘం వారోత్సవాల్లో భాగంగా గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలోని పి. ఎ. సి. యస్ కార్యాలయంలో సహకార సంఘం జెండా ఆవిష్కరణ ఘనంగా పి.ఎ.సి.యస్ వైస్ చైర్మన్ తంగెళ్ళ అల్వాల్ రెడ్డి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సహకార బ్యాంక్ ను ఉపయోగించుకోవాలి రాబోయే రోజుల్లో మిడ్జిల్లో బ్యాంక్ సేవలు కూడా ప్రారంభం అవుతాయి అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏ.యం.సి డైరెక్టర్ బంగారు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోదా కృష్ణ యాదవ్,నాయకులు బీరప్ప, పి.ఎ.సి.యస్ సీఈఓ బాల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ మార్కండేయ ఐదవ వార్షికోత్సవం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణంలోని స్థానిక అయ్యప్ప కొండపై ఉన్న శివ మార్కండేయ దేవాలయ ఐదవ వార్షికోత్సవము గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, గణపతిపూజ, పుణ్యాహావాచనం మంత పారాధన, అఖండ దీపారాధన, మహన్యాస పూర్వాక ఏకాదశ రుద్రాభిషేకం, గణపతి, సుబ్రహ్మణ్యం, కాల భైరవ,నవగ్రహ మార్కండేయ రుద్రా హోమాలు జరిపి స్వామివారికి మంగళ నీరాజనములు సమర్పించనైనది. అనంతరం శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం జరిగింది. భక్తులకు అన్న ప్రసాదము వితరణ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిజ్జా శంకర్, సుర ప్రతాప్ , దాసు వెంకటేష్, కోడి సుకుమార్, సత్యనారాయణ, పల్నాటి బాలరాజ్, కోడి రాజశేఖర్, కొంగరి వెంకటేష్, నర్సింలు, సత్యం , వెంకటేష్, కిషోర్ , మచ్చ వాణి, బిజ్జ ఉమ, భోగం రేణుక , సదాలక్ష్మి , ఒగ్గు పద్మ మానస, పూజ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జయశ్రీ పాఠశాలలో ఘనంగా బాలల జయంతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని జయశ్రీ హై స్కూల్లో జవహర్ లాల్ నెహ్రూ జయంతి, జాతీయ బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కర్రీస్పాండెంట్ వేణుగోపాల్, ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పఠాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లోనూ రాణించాలని, క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని, చదువులోనూ ముందుంటారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ డే సందర్బంగా.. చిన్నారుల కోరిక తీర్చిన అభిమన్యు రెడ్డి..
## అంగన్వాడీ కేంద్రానికి ఛానెల్ గేట్ ఏర్పాటు...



రాజాపూర్, మేజర్ న్యూస్ : రాజాపూర్ మండల కేంద్రంలో నూతన గ్రామ పంచాయతీ దగ్గర గల అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులు రోడ్డుకు దగ్గరగా ఉన్నందుకు చిన్నారులు చాలా ఇబ్బంది పడేవారు. చిన్నారులు అస్తమానం బయటికి వచ్చేవారు. అందుకు అంగన్వాడీ కేంద్రనికి చిన్నారులను వారి తల్లిదండ్రులు పంపించేదుకు భయపడే వారు. ఈ విషయాన్ని అంగన్వాడీ టీచర్ మరియు రాజాపూర్ మండల అభిమన్యు సేన సభ్యులు బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి, అంగన్వాడీ కేంద్రనికి ఛానెల్ గెట్ చేయించారు. వారికీ ఆ చిన్నారులు మరియు టీచర్స్, అభిమన్యు సేన సభ్యులు రాజాపూర్ గ్రామ ప్రజలు చిల్డ్రన్స్ డే సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లే శ్రీనివాస్, వనపర్తి దేవేందర్, పొలమోని లింగం, రియాజ్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం.

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నేడు ఉదయం 11 నుండి 2 గంటల వరకు నారాయణపేట పట్టణం సివిల్ -1 ఫీడర్ మరమ్మత్తు పనుల కారణంగా నేడు ఉదయం 11 నుండి 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

## విద్యార్థిని "శాంతికి"సన్మానం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల పరిధిలోని పోమాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన10,వ,తరగతి విద్యార్థిని శాంతి ఇటీవల "డిస్కస్ త్రో"క్రీడా విభాగంలో రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయింది.నిన్న గురువారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఘనత సాధించిన శాంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాములు,శాలువాతో సన్మానించి,తాను సొంతంగా5000ల నగదు బహుమతిని అందించారు.ఈకార్యక్రమంలో పాఠశాల పిఈటి ఖాజా మైనుద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ఆశయం కోసం - సమగ్ర కుల గణనకు కాంగ్రెస్ నాయకులూ సహకరించాలి

**- టిబీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్- మామిడిమాడ భాస్కర్**



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల పరిధిలో గల అన్నీ గ్రామల కాంగ్రెస్స్ నాయకులు రాహుల్ గాంధీ ఆశయం కోసం అన్ని కులాల, మతాలను జాతులను, ఒకే రకంగా సమానంగా చూడాలి.అనే సిద్ధాంతాన్ని కాంగ్రెస్ పార్టీ గౌరవించాలి. రాహుల్ గాంధీ సంకల్పంతో చేపట్టిన సమగ్ర కుల గణన త్వరగా పూర్తయ్యే విధంగా ఎన్యూమరేటర్స్ ని కాంగ్రెస్ పార్టీ నాయకులూ, కార్యకర్తలు కృషి చేయాలని రాహుల్ గాంధీనీ ప్రధానమంత్రి చేయాలని పత్రిక ముఖంగా కోరారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో మాజీ మంత్రి,మాజీ ఎంపీ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ చేరుకుల గోపాల్ గౌడ్ నూతన గృహప్రవేశం కార్యక్రమానికి జడ్చర్ల మాజీ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి,మహబూబ్ నగర్ మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిలు హాజరై సత్యనారాయణ స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు,అక్కడి నుంచి హాజీలపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు వినోద్ రావు మనవడు మానవరాలి పుట్టుపంచ కార్యక్రమానికి హాజరైనారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు,ప్రధాన కార్యదర్శి ప్రతాప్,మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల శ్రీనివాస్,రుద్రారం కృష్ణయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## కాకర్లపహాడ్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల పరిధిలోని కాకర్లపహాడ్ గ్రామంలో నిన్న గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనుద్దీన్ ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ కేంద్రాన్ని ప్రారంభించడం వల్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సమైక్య సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిని కుమారుడు వివాహానికి పలువురు హాజరు.



**కోయిలకొండ, మేజర్ న్యూస్:** కోయిలకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ కుమారుని వివాహానికి పలువురు నాయకుల హాజరై వధూవరును ఆశీర్వదించారు. వరుడు అజయ్ కుమార్. తరణి వధువులను మండల పలువురు నాయకులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అభిజిత్ రెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్. నారాయణపేట యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గద్దె గూడెం నవీన్ కుమార్. సత్యపాల్ రెడ్డి. శేఖర్. నాగరాజు రామస్వామి. గోవింద్ యాదవ్. ప్రభాకర్ యాదవ్. కార్యకర్తలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలు అభ్యర్థులకు అన్ని వసతులు కల్పిస్తాం

**- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి**



**పాలమూరు మేజర్ న్యూస్:** వివిధ రకాల పోటి పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి అన్నారు. గురువారం మెట్టుగడ్డ లోని జిల్లా గ్రంథాలయంలో జాతీయ 57వగ్రంథాలయవారోత్సవాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, ముడా చైర్మన్ బెక్కరి అనిత, లక్ష్మణ్ యాదవ్ తో కలిసి ప్రారంభించారు. ముందుగా సరస్వతి మాత చిత్రపటానికి కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం ప్రసంగించారు. విద్య అభివృద్ధి కోసం గ్రంథాలయాలు తోడ్పడుతాయని, విద్యార్థులు,యువత గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు. ఎక్కువమంది గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు లైబ్రరీకి రావడం అభినందనీయమని, లైబ్రరీలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈనెల 20 వరకు కొనసాగనున్న వారోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు క్విజ్,వ్యాసరచన, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు నిర్వహించనున్నామని, 21న స్థానిక ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేయనున్నట్టు తెలిపారు. వై- ఫై కనెక్షన్ రావడం లేదని పాఠకులు,అభ్యర్థులు తెలపడంతోవెంటనే అందుబాటులోకి వచ్చేలా చూస్తామని, శ్రద్ధగా చదువుకొని ఉద్యోగాలు సంపాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వేతనాలు పెంపుపై హర్షం



**జడ్చర్ల మేజర్ న్యూస్:** వేతనాల పెంపుపై జడ్చర్ల ఏరియా ఆసుపత్రి కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. జడ్చర్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని కోరుతూ గత మూడు రోజుల క్రితం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ )ఆధ్వర్యంలో డిమాండ్ నోటీస్ ఇచ్చిన నేపథ్యంలో గురువారం ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్,జిల్లా వైద్య శాఖ సమన్వయ అధికారి డాక్టర్ చంద్రకళ సమక్షంలో ఆమె చాంబర్ లో ఏఐటీయూసీ మెడికల్ యూనియన్ నేతలు పి.సురేష్,బాగీ కృష్ణ యాదవ్ ఆసుపత్రి బ్రాంచ్ కార్మికులు శ్రీ శాంతి ఏజెన్సీ కాంట్రాక్టర్ తో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా పి.సురేష్ చర్చలలో జరిగిన అంశాలపై మాట్లాడుతూ డి సి హెచ్ ఎస్ డాక్టర్ చంద్రకళ సమక్షంలో జరిగిన చర్చల్లో ఆసుపత్రి కార్మికుల ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చర్చించడం జరిగిందని ముఖ్యంగా జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించడం లేదని గత అనేక రోజులుగా వివిధ రూపాలలో ఆందోళనలు నిరసనలు కార్మికులు నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ చర్చల్లో కార్మికులకు ప్రతినెల 11వేల రూపాయలు వేతనాలు చెల్లిస్తామని 6,500 నుండి 8000 బేసిక్ వేతనం పై 25 శాతం పీఎఫ్ ఈఎస్ఐ జమ చేస్తామని కార్మికులకు యూనిఫామ్స్, ఇతర భద్రత వస్తువులు అందజేస్తామని, కార్మికుల ఇతర సమస్యలు తక్షణమే పరిష్కరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. వేతనాల పెంపుకు కృషిచేసిన సూపరిండెంట్ డాక్టర్ చంద్రకళ కి, ఆర్ఎంఓ హరినాథ్ ఇతర వైద్యాధికారులకు, శ్రీ శాంతి ఏజెన్సీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెంచిన వేతనాలు తక్షణమే చెల్లించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నేత బాగీ కృష్ణ యాదవ్,ఆసుపత్రి ఎఐటియుసి మెడికల్ యూనియన్ బ్రాంచ్ నేతల, కార్మికులు నరసింహ, శేఖర్, మల్లేష్,రాజేష్ వినయ్,పేర్మల, నవీన్, విజయలక్ష్మి, మన్నెమ్మ, శివలీల, పద్మ, అలివేల, స్వాతి, భార్గవి, రజిని, నరసమ్మ, సుక్కమ్మ, అలివేల, యాదమ్మ,సత్యమ్మ, అలివేల తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి నెహ్రూ చేసిన సేవలు ఎనలేనివి - డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జహహర్ లాల్ నెహ్రూ జయంతి నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ ప్రధానమంత్రిగా దేశాభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలను రూపొందించినట్లు గుర్తుచేశారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయకులు అజ్మత్అలీ, అవేజ్ అహ్మద్, ఫకృద్దీన్, బాలస్వామి, అక్బర్, ఖాదర్, బాలస్వామి, ఫహీం, తాహెర్, బాబుమియా, షాఫైసల్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సభ్యురాలిని అడ్డుకోవడం దారుణం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో పాలమూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.రాజేశ్వర్ ఆద్వర్యంలో పత్రిక సమావేశ కార్యక్రమంలో పాండురంగారెడ్డి పాలమూరు జిల్లా కోశాధికారి,రమేష్ కుమార్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ సభ్యురాలు పార్లమెంటు పరిధిలోని కొడంగల్ అసెంబ్లీలోని దుద్యాల మండలంలోని లగచర్లలో కలెక్టర్పై జరిగిన దాడిని ప్రత్యక్షంగా తెలుసుకోవటానికి లగచర్ల కు వెళ్తుంటే స్థానిక పోలీసులు అభ్యంతరం చెప్పడం 144 సెక్షన్ ఉందని చెప్పడం తీవ్రంగా ఖండిస్తున్నాం ఇదే జిల్లా లో కలెక్టరేటు ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డి 44 సెక్షన్ ఉంటే రెండు మూడు వందల మందితోని వెళ్ళటానికి పోలీసులు ఎలా పర్మిషన్ ఇచ్చారు. అదే పార్లమెంట్ సభ్యురాలు తన సొంత నియోజకవర్గంలో తిరగటానికి అడ్డు చెప్పినటువంటి పోలీసుల చర్యను భారతీయ జనతా పార్టీ పాలమూరు జిల్లా శాఖ ఖండిస్తోంది. పత్రికా సమావేశంలో జిల్లా ఫుల్ టైమర్ బుడ్డన్న, పాలమూరు జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పల్లె తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, శేఖర్, విష్ణు, నరేష్, బి జె పి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2జాతీయ స్థాయి పోటీలకు వాగ్దేవి విద్యార్థి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ఈనెల 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోని పాటియాలా లో జరిగే జాతీయస్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో పాల్గొనే తెలంగాణ రాష్ట్ర జట్టులో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కాలేజ్ కి చెందిన అదిత్ నారాయణ్ ఎంపిక కావడం ఆనందంగా ఉందని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి గురివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని పట్టుదలతో విజయం సాధించాలనే తపనతో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి జాతీయ స్థాయి టోర్నమెంట్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఐఐటీ నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, నందన్ రెడ్డి ,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757